దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

రంగరాజన్‌కు గంగు ఉపేందర్‌శర్మ పరామర్శ

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 11: చిలుకూరు బాలాజీ దేవాలయ ప్రధాన అర్చకుడు ఎంవీ రంగరాజన్‌పై దాడిచేసిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గంగు ఉపేందర్‌శర్మ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన రంగరాజన్‌ను పరామర్శించారు. హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా ఎవరు ప్రయత్నించినా ప్రతి చర్య ఉంటుందన్నారు. తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి తనుగుల రత్నాకర్ అర్చకులకు మనోధైర్యం కల్పించిన నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

పరామర్శిస్తున్నగంగు ఉపేందర్‌శర్మ

BEFORE THE TELANGANA STATE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION AT : HYDERABAD
F.A.NO. 679 OF 2024
Between:
Ch. Parthasaradhi, S/o. Late Narayan, Aged about 77 yrs., Occ: Retd. Govt. Employee, R/o. Flat No. 211, Ram Mohan Towers, HUDA Towers, Saroornagar, R.R. Dist., Hyderabad-035.
...Appellant/Complainant
And
1. M/s. Bhavitha Sri Chit Funds Pvt. Ltd., Rep. by its Managing Director, Regd. Off: 14-1-141, M.G.Road, Warangal-506 002, Telangana.
2. Managing Director, Representing M/s. Bhavitha Sri Chit Funds Pvt. Ltd., Regd. Off: 14-1-141, M.G.Road, Warangal-506 002, Telangana.
3. M/s. Bhavitha Sri Chit Funds Pvt. Ltd., Rep. by its Branch Manager, Off: at Flat No. 301, Bhupathi Chambers, Near ICICI Bank, Habsiguda, Telangana-500 007.
4. Branch Manager, Representing Foreman /M/s. Bhavitha Sri Chit Funds Pvt. Ltd., Off: at Flat No. 301, Bhupathi Chambers, Near ICICI Bank, Habsiguda, Telangana-500 007.
5. Chairman, for M/s. Bhavitha Sri Chit Funds Pvt. Ltd., & Bhavitha Sri Group of Companies, Rep. by its Branch Manager, Off: at Flat No. 301, Bhupathi Chambers, Near ICICI Bank, Habsiguda, Telangana-500 007.

...Respondents/Opposite party
NOTICE TO RESPONDENT NO.1 TO 5 AS DIRECTED BY THE HON'BLE COMMISSION
Take notice that the above named Appellant filed an appeal against the order given in C.C.No.77 of 2022 by the Hon'ble District Consumer Disputes Redressal Commission, L.B.Nagar dated 13-06-2024, against you all the Respondents No.1 to 5, before Hon'ble State Commission.
That you are hereby informed that the above mentioned appeal have been posted on 19-02-2025, and you through your authorized personal in person or through duly instructed Advocate on behalf of you, required to present on the day 19-02-2025 at 10:30 AM, for hearing otherwise the matter may be decided in your absence.
//By order of Hon'ble Commission//
VENKATA PRAVEEN PATI,
H.No. S1/b-59, Sachivalayanagar, Vanasthalipuram, Hyderabad-070,
Ph.No. 8464077608.
Counsel for Appellant

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★ Wanted PRO's / Agents for MBBS, B.Tech Abroad Admissions. Contact Immediately **Cell: 8121554649**
NTW-326594

CHANGE OF NAME
★I the undersigned signed **SHAMSHUNNISA BEGUM** (New Name) previously called **SHAMSHUNNISA** (Old Name) and residing at H.No. 5-5-104, Lashkarbazar, Hanamkonda. Hanamkonda Dist 506001, Telangana state India. And solemnly declare.
NTW-000

CHANGE OF NAME
★I, **SONY PULLA** (New Name) previously called **SONY GODISELA** (Old Name) and R/o at H.No. 2-11-493, Vidyaranyapuri, Hanamkonda, Hanumakonda District-506009, Telangana State, India, and solemnly declare.
NTW-000

HOUSE FOR SALE
★45 చ.గ.ల G+2 ఫర్నీషింగ్‌తో క్లియర్ టైటిల్ గలది. మెయిన్ రోడ్‌కు దగ్గరలో, రెనాల్డ్ స్కూల్ ఎదురుగా, ఎయిర్‌పోర్ట్ రోడ్, శంభునిపేట్, వరంగల్. సెల్: 9391565095/W: +18474431516.
NTW-6554

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

ప్రాదేశిక ఎన్నికలకు ముమ్మర కసరత్తు

- పోలింగ్ కేంద్రాల ముసాయిదా విడుదల
- 15న తుది జాబితా వెల్లడి
- 3,72,646 మంది ఓటర్లు
- రిటర్నింగ్ అధికారులకు నేడు శిక్షణ

హనుమకొండ, ఫిబ్రవరి 11: జిల్లా పరిషత్ ప్రాదేశిక ఎన్నికల నిర్వహణకు అధికారులు ముమ్మర కసరత్తు చేస్తున్నారు. ప్రభుత్వం ఎప్పుడు నోటిఫికేషన్ జారీ చేసినా ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉండేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడంలో నిమగ్నమయ్యారు. జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజక వర్గం (జడ్పీటీసీ), మండల పరిషత్ ప్రాదేశిక నియోజక వర్గం (ఎంపీటీసీ) ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఇప్పటికే ఓటరు జాబితా ప్రచురించడంతోపాటు ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు సంబంధించిన ముజాయిదా జాబితా వెల్లడించి, అభ్యంతరాల స్వీకరణ తర్వాత తుది జాబితా ప్రకటించారు. తాజాగా మంగళవారం పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితా వెల్లడించి జడ్పీ, మండల పరిషత్ కార్యాలయాల్లో ప్రదర్శించారు. ఈ జాబితా అభ్యంతరాల స్వీకరణ తర్వాత 15వ తేదీన తుది జాబితా జడ్పీ అధికారులు ప్రకటించనున్నారు.

12 మండలాలు.. 46 క్లస్టర్లు

జిల్లాలోని 12 గ్రామీణ మండలాలను 46 క్లస్టర్లుగా విభజించారు. ఒక్కో క్లస్టర్ పరిధిలో మూడు నుంచి నాలుగు గ్రామ పంచాయతీలను చేర్చారు. ఆత్మకూర్ మండలంలో 3 క్లస్టర్లు, భీమదేవరపల్లి మండలంలో 4, దామెరలో 3, ధర్మసాగర్‌లో 5, ఎల్కతుర్తిలో 4, హసన్‌పర్తిలో 3, ఐనవోలులో 5, కమలాపూర్‌లో 6, నడికూడలో 4, పరకాలలో 2, శాయంపేటలో 4, వేలేరులో 3 క్లస్టర్లు ఉన్నాయి. జిల్లాలో ప్రస్తుతం 129 ఎంపీటీసీలు, 12 జడ్పీటీసీలు స్థానాలు ఉన్నాయని జడ్పీ అధికారులు తెలిపారు. ఈ ఎన్నికల్లో 3,72,646 మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.

నేడు ఆర్‌వో, ఏఆర్‌వోలకు శిక్షణ

ప్రాదేశిక ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 70 మంది ఆర్‌వోలు, 58మంది ఏఆర్‌వోలను (అదనం 10శాతం కలుపుకొని) నియమించారు. ఇందులో ఎంపీటీసీలకు సంబంధించి ఒక్కో క్లస్టర్‌కు ఒక్కో ఆర్‌వో, ఒక ఏఆర్‌వోను, జడ్పీటీసీలకు ఒక్కో ఆర్‌వో చొప్పున నియమించినట్లు అధికారులు తెలిపారు. బుధవారం హనుమకొండ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 11గంటలకు హనుమకొండ డివిజన్‌లోని మండలాల ఆర్‌వోలు, ఏఆర్‌వోలకు, మధ్యాహ్నం 3గంటల నుంచి పరకాల డివిజన్ మండలాలకు చెందిన ఆర్‌వో, ఏఆర్‌వోలకు శిక్షణ ఇవ్వనున్నారు.

ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితా విడుదల

జిల్లాలో ప్రాదేశిక ఎన్నికలకు సంబంధించిన మొత్తం 631 పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితాను మంగళవారం జడ్పీ అధికారులు విడుదల చేసి జడ్పీ, మండల పరిషత్ ఆఫీసుల్లో ప్రదర్శించారు. ఈనెల 13వ తేదీ వరకు అభ్యంతరాలు స్వీకరించి, అదే రోజు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తారు. 14న అభ్యంతరాలు పరిశీలించి 15న తుది జాబితా వెల్లడిస్తారు.

మండలాల వారీగా వివరాలు

మండలం	జీపీలు	ఎంపీటీసీలు	పీఎస్‌లు	ఓటర్లు
ఆత్మకూర్	16	09	50	28,844
భీమదేవరపల్లి	25	14	69	41,771
దామెర	14	08	36	21,976
ధర్మసాగర్	19	13	65	38,463
ఎల్కతుర్తి	20	12	59	32,726
హసన్‌పర్తి	15	09	40	23,809
ఐనవోలు	17	13	59	34,724
కమలాపూర్	24	18	90	56,399
నడికూడ	14	10	47	27,943
పరకాల	10	05	26	15,169
శాయంపేట	24	12	61	34,300
వేలేర్	12	06	29	16,522
మొత్తం	**210**	**129**	**631**	**3,72,646**

మాట్లాడుతున్న సినీ దర్శకుడు, నటుడు అదీబ్‌నజీర్, మధుసూదన్

వరంగల్ చిత్రసీమ గౌరవాన్ని ప్రపంచానికి చాటాం

సినీ దర్శకుడు, నటుడు అదీబ్ నజీర్, మధుసూదన్

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 11: వరంగల్ చిత్రసీమ గౌరవాన్ని ప్రపంచానికి చాటినట్లు సినీ దర్శకుడు, రచయిత, నిర్మాత నటుడు అదీబ్ నజీర్, మధు మిత్ర అసోసియేట్స్ మేనేజింగ్ డైరెక్టర్ మధుసూదన్ అన్నారు. మంగళవారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వరంగల్ కళాకారులు, టెక్నీషియన్స్‌తో కలిసి నిర్మించిన 'ఇది కల కాదు' చిత్రం విశేషమైన విజయాన్ని సాధించి, అంతర్జాతీయ సినీ ఉత్సవాల్లో ఉత్తమ చిత్రం అవార్డు అందుకున్నట్లు తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక అవార్డును హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం తారక రామారావు ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో ప్రదానం చేశారని పేర్కొన్నారు. మధుసూదన్ పిట్టల (మధుమిత్ర అసోసియేట్స్ అధినేత), ఎండి. బషీర్ (సీఈఓ, సీఎస్ఓ అకాడమీ హైదరాబాద్), మాధురి (సినిమా నటి), అలేటి శ్యామ్ (రోజా క్రియేషన్స్ అధినేత), బిటవరం శ్రీమన్నారాయణ (బహుభాషా కవి), మిమిక్రీ ఆర్టిస్ట్, షార్ట్ ఫిల్మ్స్ నటవర్గం పాల్గొని ఆయనను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. డైరెక్టర్ బి.నాగరత్నం, ప్రెసిడెంట్ బిటవరం శ్రీమన్నారాయణ, సింగర్ జి.అంజలి పాల్గొన్నారు.

కులగణన రిపోర్ట్ ఆమోదయోగ్యంగా లేదు

బీసీ జాక్ చైర్మన్ తిరునహరి శేషు

సమావేశంలో మాట్లాడుతున్న తిరునహరి శేషు

హనుమకొండ, ఫిబ్రవరి 11: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన రిపోర్ట్ ఆమోదయోగ్యంగా లేదని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు అన్నారు. మంగళవారం హనుమకొండ నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్‌లో బీసీ కుల సంఘాల నాయకులతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కుల గణన నివేదిక అశాస్త్రీయంగా, అసమగ్రంగా ఉందన్నారు. బలహీన వర్గాల జనాభా సమాచారం అశాస్త్రీయంగా ఉండటంతో రాహుల్‌గాంధీకి లేఖ ద్వారా తెలియజేసినట్లు తెలిపారు. 2015లో బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో 51శాతం ఉన్న బీసీల జనాభా ప్రస్తుతం 46శాతానికి ఎలా తగ్గింది? 1.88కోట్లుగా ఉన్న బీసీల జనాభా 1.64 కోట్లకు ఎలా తగ్గిందో ప్రభుత్వం సహేతుకమైన వివరణ ఇవ్వకుండా బీసీలకు చేస్తున్న అన్యాయాన్ని రాహుల్‌గాంధీ దృష్టికి తీసుకెళ్లామన్నారు. సర్వేలో సంచార జాతులు, వలస కూలీల పూర్తి సమాచారం సేకరించకుండా బీసీల జనాభాను తక్కువ చేసి చూపుతున్నారని విమర్శించారు. బీసీల అభ్యంతరాలను పరిగణలోకి తీసుకోకుండా ప్రభుత్వం దాటవేసే ధోరణి అవలంబిస్తోందని విమర్శించారు. కుల గణన రిపోర్టుపై బీసీలకు ఉన్న అభ్యంతరాలు రాహుల్ గాంధీకి మెయిల్ ద్వారా తెలియజేస్తూ బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్దాలని విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు. ఈడబ్ల్యూఎస్‌ను సమర్థించేందుకే బీసీ జనాభా తగ్గించి అగ్రవర్ణాల జనాభా పెంచి చూపించారన్నారు. బీసీ నాయకులు దారిబోయిన సతీష్, నూతనకంటి ఆనందం, నేదునూరి రాజమౌళి, ప్రతాపగిరి విజయకుమార్, సోమిడి అంజన్‌రావు, ఐలాపురం వేణుచారి, డాక్టర్ పాలడుగుల సురేందర్, డాక్టర్ రమేశ్, యశ్వంత్ యాదవ్, వంగపండ్ల నరేందర్, వినయ్‌దారి, బంక రాకేశ్, డేనియల్, కృష్ణకుమార్, రాచకొండ ప్రవీణ్, దామెరకొండ కొమరయ్య పాల్గొన్నారు.

పరకాల పీఏసీఎస్ చైర్మన్‌గా నాగయ్య

జిల్లా కోర్టు తీర్పుతో మళ్లీ బాధ్యతల స్వీకరణ

పీఏసీఎస్ చైర్మన్ నాగయ్యను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల, ఫిబ్రవరి 11: పరకాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా గుండెబోయిన నాగయ్య మంగళవారం బాధ్యతలు చేపట్టారు. మూడు నెలల క్రితం పీఏసీఎస్‌లో అవినీతి అక్రమాలకు పాల్పడ్డాడంటూ నాగయ్యను సస్పెండ్ చేయగా కోర్టు ఉత్తర్వుల మేరకు పట్టణంలోని పీఏసీఎస్ కార్యాలయంలో తిరిగి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మారగానే కొందరు కుట్ర పూరితంగా వ్యవహరించి తనపై అన్యాయంగా వేటు వేయించారని తెలిపారు. న్యాయం కోసం కోర్టును ఆశ్రయించినట్లు చెప్పారు. ఎలాంటి తప్పులు, అవినీతి చేయలేదని నిరూపన కావడంతో జిల్లా కోర్టు తీర్పు ఇచ్చిందని, దీంతో తిరిగి చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. పీఏసీఎస్ చైర్మన్‌గా తిరిగి బాధ్యతల చేపట్టిన నాగయ్యకు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింతిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, మాదారం పీఏసీఎస్ చైర్మన్ నల్లెల్ల లింగమూర్తి, ఏఎంసీ మాజీ చైర్మన్ బండి సారంగపాణిపాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే చల్లా సన్మానం

పరకాల పీఏసీఎస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన గుండెబోయిన నాగయ్య పాలకవర్గ సభ్యులతో కలిసి మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని హనుమకొండలో మర్యాదపూర్వకంగా కలిశారు. నాగయ్య, పాలకవర్గ సభ్యులను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మాదారం పీఏసీఎస్ చైర్మన్ నల్లెల్ల లింగమూర్తి పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణపై ఆర్‌వో, ఏఆర్‌వోలకు శిక్షణ

శాయంపేట : శిక్షణలో మాట్లాడుతున్న డీఎల్పీఓ

ఆత్మకూరు/ ధర్మసాగర్/ కమలాపూర్/ శాయంపేట, ఫిబ్రవరి 11: ఎన్నికల నిర్వహణపై జిల్లాలో రిటర్నింగ్ అధికారులకు మంగళవారం ఒక్కరోజు శిక్షణ నిర్వహించారు. ఆత్మకూరు మండలంలో 16 గ్రామ పంచాయతీల్లో సర్పంచులు, వార్డు సభ్యుల ఎన్నికలకు ఆరు క్లస్టర్లుగా విభజించి ఎనిమిది మంది స్టేజ్ వన్ అధికారులు, ఎనిమిది మంది సహాయ అధికారులతోపాటు 16 మంది అధికారులను స్టేజ్ టు అధికారులుగా నియమించారు. ఆయా అధికారులందరికీ నామినేషన్ల స్వీకరణ, పరిశీలనపై జడ్పీ హైస్కూల్‌లో శిక్షణ ఇచ్చారు. జిల్లా ఎన్నికల అదనపు అధికారి, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి రమాకాంత్, శిక్షణ నిర్వాహకులు నరేందర్‌రెడ్డి, రామన్న పాల్గొన్నారు. ధర్మసాగర్ ఎంపీడీవో కార్యాలయంలో ఆర్‌వో, ఏఆర్‌వోలకు ఒక్కరోజు శిక్షణలో ఆర్‌డీవో రాథోడ్ రమేశ్ మాట్లాడారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అధికారులు పనిచేయాలన్నారు. మండలానికో వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి, ఎలాంటి సందేహాలు ఉన్నా అందులో పోస్ట్ చేస్తే అధికారులు నివృత్తి చేస్తారని తెపారు. తహసీల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్‌కుమార్, ఎంపీవో అష్టల్ పాల్గొన్నారు. కమలాపూర్‌లో జిల్లా సహాయ ఎన్నికల అధికారి గుండె బాబు గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణపై ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. షెడ్యూల్ వెలువడినప్పటి నుంచి నామినేషన్లు, విత్‌డ్రాలు, పోలింగ్ నిర్వహణ, ఓటింగ్, కౌంటింగ్ ఎలా చేపట్టాలో తెలియజేశారు. ట్రైనర్ భాస్కర్‌రెడ్డి, ఎంపీవో రవి ఉన్నారు. శాయంపేట మండల పరిషత్ లో స్టేజ్-1, స్టేజ్- 2 రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. పరకాల డీఎల్పీవో శఫరుద్దీన్, ట్రైనర్లు శ్రీనివాసస్వామి, రాజారాం ఎన్నికల అంశాలపై వివరించారు. పంచాయతీ ఎన్నికల్లో నామినేషన్ల స్వీకరణ, అభ్యర్థుల అర్హతలు, అనర్హతలను వివరించారు. స్టేజ్2 ఆర్వోలకు పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలను వివరించారు. పింక్ కలర్ సర్పంచ్, వైట్ కలర్ వార్డు సభ్యునికి బ్యాలెట్ పత్రాలు ఉంటాయన్నారు. ఎంపీడీవో ఫణిచంద్ర, ఎంపీఓ రంజిత్, ఆర్వో, ఏఆర్వోలు పాల్గొన్నారు.

అప్రమత్తతతో సైబర్ నేరస్తుల నుంచి రక్షణ

డీఐవో సుధీర్, డీఆర్‌వో వైవీ గణేశ్

సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌వో వైవీ గణేశ్

హనుమకొండ, ఫిబ్రవరి 11: అప్రమత్తతతో సైబర్ నేరస్తుల నుంచి రక్షణ పొందవచ్చని జిల్లా సమాచార అధికారి (డీఐఓ) సుధీర్, జిల్లా రెవెన్యూ అధికారి గణేశ్ అన్నారు. మంగళవారం హనుమకొండ కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ (ఎన్ఐసీ) ఆధ్వర్యంలో సురక్షిత ఇంటర్నెట్ దినోత్సవం (సేఫర్ ఇంటర్నెట్ డే) సందర్భంగా కార్యాలయ అధికారులు, సిబ్బందికి సురక్షితమైన ఇంటర్‌నెట్ వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పలు ఇంటర్ నెట్ సేవలపై సందేహాలను నివృత్తి చేశారు. సైబర్ భద్రతపై అవగాహన, బలమైన పాస్‌వర్డ్ వినియోగం, ద్విపాత్రిక ధృవీకరణ (2ఎఫ్ఏ) సురక్షిత వెబ్ బ్రౌజింగ్, సైబర్‌నేరాల నివేదిక విధానాలపై, ఇంటర్నెట్‌ను సురక్షితంగా ఉపయోగించుకునే మార్గాలు, ఆన్‌లైన్ మోసాలు, సోషల్ మీడియా దుర్వినియోగం, నివారణ, వ్యక్తిగత డేటా రక్షణ, సమాజంలో సైబర్ మోసాలు, హ్యాకింగ్, ఫిషింగ్, తదితర అంశాలపై (డీఐఓ) సుధీర్ వివరించారు. మాల్‌వేర్ దాడులు పెరుగుతున్నందున ప్రజల్లో సురక్షిత డిజిటల్ ప్రవర్తన అలవర్చుకోవడం అత్యవసరమని నిపుణులు సూచించారు. కలెక్టరేట్ ఏవో గౌరీశంకర్, సూపరింటెండెంట్ అనంత రామకృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా రేణుకా ఎల్లమ్మ తల్లి బోనాలు

హాజరైన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి

బోనం ఎత్తుకున్న ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి

పరకాల, ఫిబ్రవరి 11: నడికూడ మండలం వరికోల్‌లో శ్రీ రేణుకా ఎల్లమ్మతల్లి బోనాలు మంగళవారం ఘనంగా జరిగాయి. రేణుకా ఎల్లమ్మతల్లి ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గౌడ సంఘం ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాన్ని నిర్వహించారు. స్వగ్రామం కావడంతో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి బోనాన్ని ఎత్తుకున్నారు. ఊరేగింపుగా వెళ్లి ఎల్లమ్మ తల్లికి సమర్పించి, ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రైతు రుణవిమోచన కమిటీ రాష్ట్ర మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ చందా కుమారస్వామి, గౌడ కుల సంఘం బాధ్యులు పోశాల సాంబయ్య, ఆలయకమిటీ బాధ్యులు అశోక్, తాళ్లపల్లి రాజు, రఘుపతి, సుదర్శన్, సురేష్, రాజు పాల్గొన్నారు.

కేయూలో ఓఎస్డీ పోస్టును తొలగించాలి

పరిపాలన భవనం ఎదుట మల్లారెడ్డి ఫొటోలు దహనం

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 11: కాకతీయ యూనివర్సిటీలో నూతనంగా ప్రవేశపెట్టిన ఓఎస్డీ పోస్టును తొలగించాలని అన్ని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పరిపాలన భవనం ఎదుట మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఓఎస్డీ మల్లారెడ్డి ఫొటోలను దహనం చేశారు. వారు మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీలో ఎప్పుడూలేని విధంగా ఓఎస్డీ పోస్టును సృష్టించి మల్లారెడ్డికి బాధ్యతలు అప్పగించడం సిగ్గు చేటన్నారు. రిజిస్ట్రార్ పదవిలో ఉన్న సమయంలోనే విద్యార్థులపై ఫీజుల భారాన్ని మోపిన మల్లారెడ్డికి ఓఎస్డీ పోస్టును అప్పగించడం విడ్డూరమని విమర్శించారు. భూకబ్జాల పేర అనేక పత్రికల్లో కథనాలు వచ్చిన మల్లారెడ్డికి అప్పగించిన పోస్టును వెంటనే తొలగించాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. వివిధ విద్యార్థి సంఘ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కేయూ పరిపాలన భవనం ఎదుట మల్లారెడ్డి ఫొటోలు దహనం చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

మతోన్మాదుల మెడలు వంచేది కమ్యూనిస్టులే..

మాట్లాడుతున్న తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

హనుమకొండ, ఫిబ్రవరి 11: దేశంలోని మతోన్మాదుల మెడలు వంచేది కమ్యూనిస్టులేనని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్‌రావు అన్నారు. మంగళవారం హనుమకొండ బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో పార్టీ శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి అధ్యక్షత వహించగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశంలో పలు రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ బీజేపీని ఓడించడంలో చతికిల పడిందన్నారు. పార్టీ జిల్లా నాయకులు, మండల కార్యదర్శులు, ప్రజా సంఘాల అధ్యక్ష, కార్యదర్శులకు పార్టీ సాహిత్యం, బుక్‌లెట్‌లు, మెమెంటోలు అందజేశారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట భిక్షపతి, మద్దెల ఎల్లేశ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రె లక్ష్మణ్, ఉట్కూరి రాములు, మునగాల భిక్షపతి, జక్కు రాజుగౌడ్, వేల్పుల సారంగపాణి, బత్తిని సదానందం, కొట్టె పాక రవి, అనుకారి అశోక్, మాలోత్ శంకర్ నాయక్, రాసమల్ల దీనా, కండె నర్సయ్య, ఏదునూరి వెంకట్రాజం పాల్గొన్నారు.

విపత్తులో 'ఆపదమిత్ర'లు సేవలు అందించాలి

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి

హసన్‌పర్తి, ఫిబ్రవరి 11: ప్రకృతి విపత్తు జరిగినప్పుడు ఆపదమిత్ర వలంటీర్లు అత్యుత్తమ సేవలు అందించాలని అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి సూచించారు. హసన్‌పర్తి సంస్కృతి విహార్ (టీటీడీసీ)లో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఆపదమిత్ర వలంటీర్లకు 12రోజులపాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. విపత్తు సంభవించినప్పుడు ఇతర శాఖల సమన్వయంతో సహాయక చర్యల్లో పాల్గొని, ప్రజల ప్రాణాలు, ఆస్తి నష్టాల నుంచి కాపాడటంలో ఆపదమిత్ర వలంటీర్లు సేవలు అందించాలని సూచించారు. హనుమకొండ, వరంగల్ జిల్లాల ఫైర్ అధికారులు కోడం జైపాల్‌రెడ్డి, వెంకట సతీశ్‌కుమార్, తహసీల్దార్ చల్లా ప్రసాద్ పాల్గొన్నారు.

అంబర్, గుట్కా ప్యాకెట్లు సీజ్

శాయంపేట, ఫిబ్రవరి 11 : మండలంలోని కొప్పులలో పోలీసులు అంబర్, గుట్కాలు పట్టుకొని మంగళవారం కేసు నమోదు చేశారు. ఎస్సై జక్కుల పరమేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. స్థానికంగా ఉన్న శివ కిరాణం దుకాణాన్ని పోలీసులు తనిఖీ చేశారు. రూ.3వేల విలువైన గుట్కా, అంబర్ ప్యాకెట్లు లభించగా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రైతుల సౌకర్యార్థం రోడ్డు నిర్మాణం

దామెర, ఫిబ్రవరి 11: మండలంలోని ఊరుగొండలో ఈజీఎస్ పథకం కింద రైతుల సౌకర్యార్థం రూ.14లక్షల వ్యయంతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను ఏపీవో శారద మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏపీవో మాట్లాడుతూ రైతులు పొలాలకు వెళ్లేందుకు ఈజీఎస్‌లో రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. స్థానిక రైతులు అభ్యంతరాలు తెలుపకుండా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో టీఏ సురేందర్, పంచాయతీ కార్యదర్శి రామ్మూర్తి, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో 'షైన్' ప్రభంజనం

జీ వికాస్ | పీ శ్రీమహేశ్ | సీహెచ్ శ్రీతన్

హనుమకొండ, ఫిబ్రవరి 11: జేఈఈ మెయిన్స్-2025 ఫలితాల్లో